విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 09, మార్చి 2025

కల్తీ నిరోధక శాఖని పటిష్ట పరచండి

- పెట్రోల్ బంకులో మీటర్ హ్యాకింగ్ వల్ల ప్రజలలో వనుకు
- జిల్లావ్యాప్తంగా కల్తీ పాలపై విచారణ జరపండి
- టిట్కో ఇళ్లను ప్రారంభించి ప్రజలకు ఇవ్వండి
- జగనన్న కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించండి
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్

విశాలాంధ్ర - గుంతకల్లు : అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఆహార పదార్థాల కల్తీ జరుగుతున్నా ప్రభుత్వం కి ఏమాత్రం శ్రద్ధ లేకపోయిందని అందుకు కల్తీ నిరోధక శాఖ ప్రత్యేక డిపార్ట్మెంట్ను ఏర్పాటు చేసి ప్రజలు అనారోగ్యానికి గురికాకుండా ప్రజల ప్రాణాలను కాపాడాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. డి.జగదీష్ మాట్లాడుతూ.. అనంతపురం జిల్లాలో ఆహార పదార్థాలు కల్తీ విచ్చలవిడిగా జరుగుతున్న ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడంలేదని అన్నారు అదేవిధంగా పెట్రోల్ బంకుల్లో చిప్ పెట్టి దొంగ మీటర్ల తో తక్కువ కొలత ద్వారా మీటర్ హ్యాకింగ్ చేస్తున్నారని దీనిపై సామాన్య ప్రజలకు వణుకు పుట్టించే విధంగా ఈ దంతా జరుగుతుందన్నారు.ఇంత జరిగినా విజిలెన్స్ అధికారుల దాడులు ఎక్కడి వెళ్తున్నావ్ అన్నారు. ఉదాహరణకు మొన్న జరిగిన విజిలెన్స్ దాడులలో బండమీద పల్లి లో కల్తీ పాలు విషపూరితమైన పౌడర్ కలిపి పాలు విక్రయిస్తున్న వారిని పట్టుకుని సీజ్ చేశారు.జిల్లావ్యాప్తంగా ఇలాగే కల్తీ పాల విక్రయాలు చేస్తున్నారని దీని ద్వారా ప్రజలు క్యాన్సర్ వ్యాధికి ప్రజలు గురవుతున్నారని అన్నారు. ప్రతి దానిలో కెమికల్స్ ఉండే వాటినే వినియోగిస్తున్నారని అలాంటి వాటిని అరికట్టే మున్సిపాలిటీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు.ఇలాంటి కెమికల్స్ ఉండే వాటిపై మున్సిపాలిటీ అధికారులు దాడులు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం కల్తీ కి పాల్పడుతున్న వారిపై ప్రత్యేక డిపార్ట్మెంట్ ను నియమించాలని అన్నారు. ఇంతవరకు ప్రభుత్వం నియమించలేదని ఇప్పటికైనా ప్రభుత్వం కల్తీ నిరోధక శాఖ ని ప్రతిష్ట పరచాలని డిమాండ్ చేశారు. జిల్లావ్యాప్తంగా సుమారు లక్ష వరకు ఇంటి స్థలాల విషయంపై అర్జీలు ఇవ్వడం జరిగింది అన్నారు. అయితే క్షేత్రస్థాయిలో ఎక్కడ కూడా జిల్లావ్యాప్తంగా విచారణ చేయలేదని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పినా అధికారులు విచారణ చేయడంలో కదలిక లేకపోయిందన్నారు. కొత్త రేషన్ కార్డులు, కొత్త పెన్షన్ లపై ఇప్పటివరకు వూసే లేదన్నారు. టిట్కో ఇళ్ల నిర్మాణం పూర్తయినా ఇప్పటివరకు ప్రారంభించలేదన్నారు. టిట్కో ఇళ్లలో గబ్బిలాలు సంసారం చేస్తున్నాయన్నారు. ఇప్పటికైనా టిట్కో ఇళ్ల ను ప్రారంభించి ప్రజలకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జగనన్న కాలనీలలో నివాసం ఉండే ప్రజలకు ఎటువంటి మౌలిక సదుపాయాలు సౌకర్యాలు లేక మళ్లీ పట్టణంలోకి వచ్చి బాడుగ ఇళ్లలో ఉంటున్నారని అన్నారు.జగనన్న కాలనీలో స్ట్రీట్ లైట్లు, డ్రైనేజీలు, సిసి రోడ్లు, త్రాగునీటి సమస్య ఇవన్నీ తక్షణమే ప్రభుత్వం కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజా కార్యాలయాల వద్ద ప్రజలను తీసుకువెళ్లి అర్జీలు ఇవ్వడం జరుగుతుందన్నారు.అప్పటికే స్పందించకుంటే ప్రభుత్వ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున నిరసన తెలుపుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.గోవిందు, సిపిఐ నియోజవర్గం కార్యదర్శి వీరభద్రస్వామి, సిపిఐ నియోజవర్గం సహాయ కార్యదర్శి బి.మహేష్ ,సిపిఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్ ,సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, సిపిఐ నాయకులు వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అడ్డగోలుగా ఇసుక అక్రమ రవాణా

విశాలాంధ్ర - నార్పల : మండల కేంద్రంలోని అడ్డగోలుగా ఇసుక అక్రమ రవాణా చేస్తూ,ఇసుక అక్రమంగా రవాణా చేస్తూ ప్రభుత్వ ఖజానాకు భారీ ఎత్తున గండి కొడుతున్నారని ఆరోపణలు పెద్ద ఎత్తున వినవస్తున్నాయి. సంబంధిత ప్రభుత్వ విభాగాలు నిఘా పెట్టకపోవడంతోనే కొందరు ఇసుక వ్యాపారులు ధనార్జనే ధ్యేయంగా, ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా ఇసుక దందాను కొనసాగిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. ఇసుక అక్రమార్కులు ఇష్టారాజ్యంగా ఇసుక తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అయినా అధికారులు పట్టించుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.నియోజక వర్గం పరిధిలోని పెరవల్లి వంక నుంచి నార్పలకు భారీగా పట్టపగలే ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారు. పలు దఫాలు పోలీసులు సంబంధిత శాఖ అధికారులు మందలించిన ఫలితం శూన్యమేనని ప్రజల ఆరోపిస్తున్నారు. వంకలు మనదే ఎంత ఇసుక కావాలన్నా తోడేస్తాం అమ్మేస్తామంటూ వివరిస్తున్న చోట నాయకుల తీరు విస్మయం కలిగిస్తుంది.ఎవరైనా ఫిర్యాదు చేస్తే రెవెన్యూ, పోలీసు శాఖ అధికారులు తనిఖీలు చేసి ఇసుక వాహనాలను స్వాధీనం చేసుకుని నామమాత్రపు జరిమానాలు విధిస్తూ వదిలేస్తున్నారని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. పట్టపగలే ఇసుక ను అక్రమంగా రవాణా చేస్తున్న ఏ ఒక్క అధికారి పట్టించుకోలేదని స్థానికులు అవేదన వ్యక్తం చేశారు.అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

కాలుషిత నీరు తాగి.. 32 మేకలు మృతి

విశాలాంధ్ర - నార్పల : మండల పరిధిలోని బండ్లపల్లి గ్రామంలో కలుషిత నీరు తాగి దాదాపు 32 మేకలు మృతి చెందాయి. బాధితులు గొరవ గంగప్ప వివరాలు మేరకు శనివారం మధ్యాహ్నం మేత కోసం వెళ్లి మేకలు సాయంత్రం తిరిగి వస్తూ కాలుష్యమైన నీటిని తాగి 32 మేకలు మృతి చెందాయి. 15 మేకలు తీవ్ర అస్వస్థకు గురయ్యాయి. మేకలే జీవనాధారంగా కుటుంబాన్ని పోషిస్తున్న తనకు ఒకేసారి 32 మేకలు మృతి చెందడంతో కన్నీరుమున్నీరయ్యాడు. రూ. లక్షకు పైగా ఆర్థిక నష్టం వాటిల్లిందని ప్రభుత్వం తరపున పరిహారం అందించి ఆదుకోవాలని బాధితుడు గొరవ గంగప్ప వేడుకుంటున్నాడు.

యాడికిలో పర్యటించిన ఎమ్మెల్యే..

విశాలాంధ్ర - యాడికి : మండల కేంద్రంలో వెలసిన శ్రీ శివలక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా శనివారం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బస్టాండ్ సర్కిల్లో పండ్ల వ్యాపారులతో, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నిర్వాహకులతో వ్యాపారాలు ఎలా జరుగుచున్నవని వ్యాపారులతో ముచ్చటించారు. అనంతరం బ్రహ్మోత్సవాల సందర్భంగా గ్రామ పెద్దలు ఆలయ కమిటీ నిర్వాహకులు ఏర్పాటుచేసిన రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడాకారులను పరిచయం చేసుకొని కబడ్డీ పోటీలను వీక్షించి క్రీడాకారులను అభినందించారు. నేడు ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా జె.సి. అస్మిత్ రెడ్డి ఆశా వర్కర్లతో కేక్ కట్ చేయించి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రుద్రమ నాయుడు, మాజీ ఎంపీపీ రంగయ్య, విశ్వం, పరిమి చరణ్, రాజశేఖర్, గండికోట లక్ష్మణ్ తాంద్ర విక్రమ్ తిరం పురం నీలకంఠ, కోడూరు నీలకంఠారెడ్డి, భద్రావతి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

విశాలాంధ్ర - రాయదుర్గం : భారత జాతీయ మహిళా సమైక్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఎన్ఎఫ్ఐడబ్ల్యు రాయదుర్గం తాలుక కోశాధికారి ఆయేషా ఘనంగా నిర్వహించారు ఆయేషా మాట్లాడుతూ అక్షరం నుంచి అంతరిక్షం వరకు అన్ని రంగాలలో అలుపెరగక ప్రగతిపథంలో దూసుకెళ్తున్న నారీమణులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా రాయదుర్గం పట్టణంలో స్థానిక బాలికల కళాశాల హాస్టల్లో విద్యార్థులు సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఐ డబ్ల్యు నియోజవర్గ ఉపాధ్యక్షులు వసంత కోమల ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు ఏఐవైఎఫ్ అనంతరం జిల్లా అధ్యక్షులు కోట్రేష్ ఎన్ఎఫ్ఐ డబ్ల్యు నాయకురాలు యోగేశ్వరి జ్ఞానేశ్వరి రాజు తరుణ్ సంతోష్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

డిహెచ్పిఎస్ మండల అధ్యక్షులు తల్లి మృతి

విశాలాంధ్ర-శింగనమల: శింగనమల నియోజకవర్గం పుట్లూరు మండల దళిత హక్కుల పోరాట సమితి,డి హెచ్ పి ఎస్ మండల అధ్యక్షుడు పెద్దన్న తల్లి నాగమ్మ90,సంఅనారోగ్యం తో స్వగ్రామం చింతకుంట గ్రామంలో మృతి చెందినది. ఆమె మృతికి చింతిస్తూ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ మృతదేహానికి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐమండల కార్యదర్శి పెద్దయ్య నాగమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తూ ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామాంజి, బాలరంగప్ప, కంబగిరి, కుళ్లాయప్ప, కుటుంబసభ్యులు సిపిఐ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

స్టోర్ బియ్యం పట్టివేత

విశాలాంధ్ర-బొమ్మనహాల్ : మండలంలోని దర్గా హొన్నూరు గ్రామం వద్ద ప్రభుత్వ స్టోర్ బియ్యం ను కర్ణాటక కు తరలిస్తున్న సమయంలో అనంతపురం విజిలెన్స్ అధికారులు శుక్రవారం రాత్రి పట్టుకున్నారు. విజిలెన్స్ సీఐ తెలిపిన వివరాల మేరకు వెంకటేశులు అనే వ్యక్తి గ్రామాల్లో ప్రజలకు వేసిన ప్రభుత్వ బియ్యం సేకరణ చేసి తరలిస్తున్న నేపథ్యంలో గ్రామ శివారులో బోలెరో వాహనం తనీఖీ చేయగా 55 బస్తాల్లో 27.6 కింటాళ్ల ప్రభుత్వ బియ్యంగా గుర్తించినట్లు తెలిపారు. వీఆర్వో రామన్న సమక్షంలో పంచనామాలు చేసి వాహనాన్ని సీజ్ చేసి డ్రైవర్ వెంకటేశులపై కేసు నమోదు చేసినట్లు సిఐ అన్నారు.

మహిళల భద్రతకు పెద్దపీట

విశాలాంధ్ర - అనంతపురం క్రైం : సమాజంలో మహిళల పాత్ర కీలకమని, జిల్లాలో మహిళల భద్రతకు పెద్దపీట వేశామని జిల్లా ఎస్పీ పి.జగదీష్ పేర్కొన్నారు. శనివారం స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ ముందుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేసిన ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు ప్రస్తుత పరిస్థితుల్లో ఎంతో అభివృద్ధి, పురోగతిని సాధించారన్నారు. అన్నిరంగాల్లో సాధికారత దిశగా పయనిస్తుండటం హర్షణీయమన్నారు. కార్యక్రమాలలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాజ్ బాషా, అనంతపురం మహిళా పోలీసు స్టేషన్ డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

కనీస వసుతల్లేని ఆర్టీసీ బస్టాండ్

విశాలాంధ్ర - కనేకల్ : కనేకల్ గ్రామంలోని ఆర్టీసీ బస్టాండ్ నందు ప్రయాణికులకు దినదిన గండంగా మారింది. ఇక్కడకు వచ్చిన ప్రయాణికులకు కనీస వసతులు కూడా కరువవుతున్నాయని ఈ ఆర్టీసీ బస్టాండ్కు లక్షలు ఖర్చుపెట్టి బస్టాండ్ నిర్మించిన ఇక్కడ ఇబ్బందులు తప్పడం లేదని కనీస సౌకర్యాలు కూడా లేవని ప్రయాణికులు చెబుతున్నారు. రాయదుర్గం తర్వాత కనేకల్ బస్టాండ్ ప్రధానమైనదని, ఇక్కడ నిర్వహణకు అధికారులు గాలికి వదిలివేయడంతో తోటి ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు,ఇక్కడ బస్సులు వచ్చేవరకు కూర్చోవడానికి సరిపడా బల్లలు కూడా లేవు, ఇంకా ఇప్పుడు వేసవికాలం మొదలైంది, ఇక చిన్న పిల్లలకు పల్లె ప్రజలకు ఇక్కడ ఒక నీటి చుక్క తాగనీటి సౌకర్యం కూడా ఉండదు అంత ఘోరంగా ఉంటుంది ఇక్కడ పరిస్థితి, చాలా దారుణంగా ఉంటుంది,అదికాక స్త్రీలకు కనీసం బాత్రూం సౌకర్యాలు కూడా సరిగ్గా లేవు ఒకవేళ ఉన్న ఆ దుర్వాసనకు అంటువ్యాధులు కూడా వచ్చేలాగా ఉంటుంది ఇక్కడ పరిస్థితి. ఇక బస్సు రాకపోకల సమాచారం చెప్పడానికి ఇక్కడ ఒక కంట్రోలర్ కూడా లేదు ఇక్కడ, ఇక్కడ పరిస్థితిని ఏ అధికారులు పట్టించుకోవడం లేదు అని ప్రయాణికులు చెబుతున్నారు. ఇక్కడ చుట్టుపక్కల పరిసరాలు కూడా అంత అపరిశుభ్రంగా ఉన్నాయి. ఎక్కడ చూసినా శుభ్రత లేకపోవడం, కనీసం ఇకనైనా ఈ కనేకల్ బస్టాండు గురించి అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కనీస వసతులు కల్పించాలని అలాగే ప్రయాణికులకు తాగునీటి సౌకర్యం కల్పించాలని, అలాగే కళ్యాణదుర్గం బళ్ళారి మరియు గుంతకల్ బస్సు సర్వీసులను నడపాలని ప్రయాణికులు చెబుతున్నారు.

బోగస్ బిల్లులపై దృష్టి పెట్టండి

విశాలాంధ్ర - అనంతపురం : గ్రామాల్లో బోగస్ మాస్టర్ బిల్లులపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని, అధికారి పార్టీ నాయకుల ప్రమేయం ఉండకూడదని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.కేశవరెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంత జిల్లా గ్రామాల్లో ఇళ్లకు తాళాలు వేసి వలసలు వెళ్లడం జరుగుతోందన్నారు. వ్యవసాయ కూలీలకు జీవించే హక్కును కల్పించేందుకు ఉద్దేశించిన ఉపాధి హామీ చట్టంను పారదర్శకంగా అమలు చేయాలన్నారు. ఈ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు జరుగుతున్న ప్రయత్నాలను అడ్డుకోవాలన్నారు. జిల్లాలలో వర్షాలు సరిగా లేకపోవడంతో ఉన్న గ్రామాలలో పనులు దొరకకపోగా బ్రతకడం కోసం అప్పులు చేస్తూ జీవనం సాగిస్తున్నారన్నారు . ఈ అప్పులు తీర్చడానికి ఉన్న గ్రామాలలో పనులు లేవు. దీంతో జీవనం కోసం ఇతర పక్క రాష్ట్రాలకు వలసల బాట పట్టారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ, వ్యవసాయ కూలీల జీవన పరిస్థితులలో మార్పు రావడం లేదన్నారు. జిల్లాలో అనేక గ్రామాల్లో బోగస్ మస్టర్లు వేసి బిల్లులు చేసుకోవడం జరుగుతోందన్నారు. శింగనమల మండలంలో ఉపాధి హామీపథకం టిఏగా పనిచేస్తున్న నారాయణ స్వామిని సస్పెండ్ చేయాలని కోరారు.

రాష్ట్ర బడ్జెట్లో రూ.2500 కోట్లు కేటాయించాలి

విశాలాంధ్ర - అనంతపురం : గొర్రెలు, మేకల అభివృద్ధి - పెంపకందారుల సంక్షేమం కోసం రాష్ట్ర బడ్జెట్లో రూ. 2500 కోట్లు కేటాయించాలని,మార్చి 11న గొర్రెలు, మేకల అభివృద్ధి సహకార ఫెడరేషన్ వద్ద ధర్నా గోడపత్రికల ను శనివారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో ఏపీ చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు సి లింగమయ్య, గొర్ల మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కోట్ల పోతులయ్య విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిరోజు జీవాలను మెప్పుకుంటూ తిరుగుతూ అతి చిన్న వయసులోనే ముసలివారుగా మారిపోతున్న పెంపకందారుల బతుకులు అస్తవ్యస్తంగా మారిందన్నారు. వీరికి సామాజిక పింఛను ఇవ్వాలన్న స్పృహ రాష్ట్ర ప్రభుత్వానికి లేదన్నారు. మార్చి 11గుంటూరులోని కొత్తపేటలో గల గొర్రెలు, మేకల అభివృద్ధి సహకార ఫెడరేషన్ కార్యాలయం ముందు ధర్నా జరుగుతోందన్నారు. ఈ ధర్నాలో పెంపకందారులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేతి వృత్తిదారుల సమాఖ్య జిల్లా అధ్యక్షులు సి నాగప్ప, జిల్లా కార్యదర్శి సివి హరికృష్ణ, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్, గీత పని వాళ్ళ సంఘం జిల్లా కార్యదర్శి రఘు, నాయి బ్రాహ్మణ వృత్తిదారుల సమాఖ్య నగర అధ్యక్షులు గోవిందరాజులు, జిల్లా సహాయ కార్యదర్శి ఆటో ఆదినారాయణ, గొర్ల మేకల పెంపకం దారుల సంఘం నాయకులు రాము తదితరులు పాల్గొన్నారు.

నారీమణులకు తోడ్పాటు అందిస్తా

విశాలాంధ్ర- కళ్యాణదుర్గం : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని రకాలుగా తోడ్పాటు అందించే సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తున్నాయని , వాటిని సద్వినియోగం చేసుకోవాలని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక ప్రజా వేదికలో వివిధ రంగాల్లో రాణించిన మహిళలకు సన్మానం చేశారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించి మహిళా దినోత్సవం జరుపుకున్నారు. కళ్యాణదుర్గం ప్రాంతంలో మహిళలను అన్ని రంగాలుగా ముందుకు తీసుకెళ్లడానికి తన వంతు ప్రయత్నం చేస్తారని ఇందులో భాగంగా కంప్యూటర్ శిక్షణ , టైలరింగ్ లో శిక్షణ ఇప్పించి వారిని ముందుకు తీసుకెళ్తామన్నారు. తల్లి ని నిర్లక్ష్యంగా చూడకండనీ, ఈ ప్రాంతంలో వృద్ధాశ్రమం ఏర్పాటు చేస్తామని చెప్పారు. నియోజకవర్గంలో 1,50,000 కోట్ల నిధులను మహిళా సంఘాలకు రుణాల రూపంలో అందించామన్నారు. తాజాగా మార్కెట్ యార్డ్ చైర్మన్ అవకాశాన్ని బీసీ మహిళకు కేటాయించామని ఇది తమకున్న చిత్తశుద్ధి అని చెప్పారు. భవిష్యత్తులో సర్పంచులకు రిజర్వేషన్లు కూడా మహిళలకు అధిక శాతం కేటాయించబోతున్నామని అన్ని రంగాల్లో మహిళలు ముందుకు సాగాలని సూచించారు.

లేఔట్లలో కబ్జాదారుల అక్రమాలను అరికట్టండి

విశాలాంధ్ర -రాయదుర్గం: లేఅవుట్లు కబ్జాదారులు అక్రమ కట్టడాలు అరికట్టాలని సిపిఐ రాయదుర్గం తాలూకా కార్యదర్శి ఎం.నాగార్జున డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ కబ్జాదారుల అక్రమ కట్టడాలపై రెవెన్యూ అధికారులు కమిటీలు ఎక్కడ మున్సిపల్ సర్వసభ్య సమావేశం తీర్మానాలు ఎక్కడ ఇంతవరకు ఎన్ని కూల్చారు ఎంతమందికి నోటీసులు సర్వ్ చేశారు. ఇంతకీ సర్వే చేశార లేద. చర్యలు తీసుకోకపోతే అర్హులతో కలిసి ఇంటి స్థలాలకై మంగళవారం నుంచి సిపిఐ భూ పోరాటం ప్రభుత్వ రెవెన్యూ అనుమతులు లేకుండా ఇంటి స్థలాలు వేయడానికి మల్లాపురం నరసింహ స్వామి లేఅవుట్ లో మార్కింగ్ వేసిన కబ్జాదారులు విచారణ చేపట్టి వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. రాయదుర్గం పట్టణం పరిసర ప్రాంతాల్లో ఇప్పటికే గత వైసిపి ప్రభుత్వం నుంచి ప్రస్తుత కూటమి ప్రభుత్వం వరకు లబ్ధిదారులకు ఇంటి స్థలాలు కేటాయించాలని మహత్తర కార్యక్రమం చేపట్టినప్పటికీ ఇళ్ళ స్థలాలు ఇవ్వడానికి ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని ఎక్కడ కానీ అధికారికంగా అయిన ఉత్తర్వులు వెలబడలేదని మండిపడ్డారు. ఏవి మాకు అవసరం లేవంటు రాయదుర్గం పట్టణం చుట్టూ ఉన్న బీటీపీ లేఅవుట్ మొదలుకొని ఎంసీ లేఔట్ ఆంజనేయస్వామి లేఔట్ ఇక ఒకటి మొదలుకొని ఎవరికి వారు ఇష్టానుసారంగా వారు అక్రమంగా ప్లాట్లు వేసుకుని సొమ్ము చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు వీటిపై గత కొన్ని రోజులుగా రకరకాలుగా పలు పత్రికల్లోన అధికారులకు కూడా ప్రత్యక్షంగా చర్యలు తీసుకోండని వామపక్ష ప్రజా సంఘాలు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు ఎక్కడ కూడా ఏ లేఔట్ లో కూడా ఒక్కటి కూడా కూల్చిన దాఖలాలు లేవన్నారు కేవలం తనిఖీలు చేయడం రెండు మాటలు చెప్పడం తిరిగి రావడం ఇలా ఉంటే అర్హులైన లబ్ధిదారులకు ఇంటి స్థలాలు ఎక్కడ అందుతాయి కొంతమంది నాయకులు ఈ ప్లాట్ల విషయంలో ఒక వ్యాపారం మాదిరిగా కొండలు సైతం బద్దలు కొట్టి ప్లాట్లు వేసేస్తున్నారు ఏమీ తెలియని ప్రజలకు అమ్మేస్తున్నారు. అధికారులేమో చూసి చూడనట్టుగా తెలిసి తెలియనట్టుగా. కాలయాపన కొనసాగిస్తున్నారు గత కొన్ని రోజులుగా బేడ బుడగ జంగం ప్రజలకు ఇంటి స్థలాలు లేవని వారి జీవన విధానాన్ని గమనించి అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని ఎమ్మార్వో కార్యాలయం ఎదుట మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నాలు చేస్తే ప్రభుత్వ అనుమతులు వస్తేనే వారికి ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని ఆయా అధికారులు చెబుతూ కాలయాపనం చేస్తున్నారు మరి లేఔట్లలో ఎవరికి వారే ఇష్టానుసారంగా ప్లాట్లు వేయడానికి ఎవరు అనుమతి ఇచ్చారని ఈ సందర్భంగా అధికారులను అడుగుతున్నాం. అక్రమ లేఔట్లను సోమవారం రోజులోపు తొలగించకపోతే భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో పేదలతో కలిసి అర్హులైన లబ్ధిదారులతో భూ పోరాటానికి నాంది పలుకుతామని ఈ సందర్భంగా ఉన్నతాధికారులకు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐవైఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్షులు కోట్రేష్,సిపిఐ తాలూకా కార్యవర్గ సభ్యులు గౌస్ ఫిరతిప్పేస్వామి. ఏపీ రైతు సంఘం తాలూకా అధ్యక్షులు నర్సింహులు. ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా కోశాధికార ఆంజనేయులు. ఏఐవైఎఫ్ తాలూకా అధ్యక్షులు కుమార్ ఏఐవైఎఫ్ జిల్లా సమితి సభ్యులు నాగయ్య శంకర్ సిపిఐ. ఏఐవైఎఫ్. ఏఐఎస్ఎఫ్ నాయకులు. సురేష్ రాజు మహేంద్ర పెద్ద బాలయ్య వన్నూరుస్వామి మరియు లబ్ధిదారులతో కలిసి ఆక్రమణకు గురైన స్థలాలను పరిశీలించారు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నేత సైకో..

విశాలాంధ్ర-రాప్తాడు : అధికారంలో ఉండగా పేరూరు ప్రాజెక్టుకు నీరు ఇచ్చే పనులు చేయకుండా వైసీపీ నేత సైకో ప్రకాష్ రెడ్డి ఇప్పుడు ఇష్టమొచ్చినట్టు మాట్లాడడం సరికాదని ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురం నగరంలోని తన క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆమె పంపిణీ చేశారు. ఆత్మకూరు, అనంతపురం రూరల్, రాప్తాడు మండలాలకు చెందిన 30మందికి రూమ్33.32లక్షల చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ పేదలకు కష్టం ఉందంటే క్షణం కూడా ఆలోచించకుండా సీఎం చంద్రబాబు సాయం చేస్తున్నారన్నారు. ఇటీవల రేషన్ కార్డులు, కొత్త పింఛన్లు అడుగుతున్నారని, త్వరలోనే కొత్త రేషన్ కార్డులు, కొత్త పింఛన్లు అందిస్తామన్నారు. రాప్తాడు మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి చేసిన వ్యాఖ్యల మీద తీవ్రంగా స్పందించారు. నోరు ఉందని చేతిలో సెల్ ఫోన్ ఉందని ఏదిబడితే అది మాట్లాడితే ఊరుకునేది లేదన్నారు. గత ఐదేళ్లలో పేరూరు జలాశయంకు నీరందించే ప్రాజెక్టును అటకెక్కించారని, వర్షపు నీటితో నిండిన ప్రాజెక్ట్ గేట్లు ఎత్తి వాటిని విరగగొట్టి మొత్తం నీటిని ఏటిపాలు చేసి నేడు నీతివ్యాఖ్యలు చేస్తున్నావని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా దినోత్సవం రోజున ఒక మహిళగా చెబుతున్నానని పేరూరు ప్రాజెక్ట్ గేట్లు మరమ్మతులు చేయించి, ప్రాజెక్టుకు నీరందించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామన్నారు. పేదలకు ఇళ్లు నిర్మిస్తామని చెప్పి రాక్రీట్ సంస్థ పేరుతో దోపిడీ చేసింది నిజం కాదా అని నిలదీశారు. సొంతింటి కలతో ఉన్న పేదల్ని మోసం చేశారన్నారు. తాము ఇళ్లు లేని ప్రతి నిరుపేదకు కచ్చితంగా ఇళ్లు ఇచ్చి తీరుతామని స్పష్టం చేశారు. నీ అవినీతి లెక్కలు కూడా త్వరలోనే తేలుతాయని ఎమ్మెల్యే అన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

విశాలాంధ్ర బ్యూరో - అనంతపురం : శనివారం ఎస్టియు జిల్లా కార్యాలయము నందు ఎస్టియు జిల్లా శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సామాజిక కార్యకర్త శ్రీమతి అనూరాధ హాజరై మహిళా సాధికారత, సమాజం లో మహిళల ప్రాధాన్యత , జెండర్ తేడా లేకుండా ఉండాలని చాలా చక్కగా వివరించారు. అలాగే మరొక ముఖ్య అతిథి శ్రీమతి లక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో మహిళలు ఎంతో ఎదిగారని ఇంకా ఎదగాలని తెలియజేశారు. శ్రీమతి శ్రీదేవి మాట్లాడుతూ పురుషాధిక్యంలో మహిళలు ఇంకా ఎదగాలని కోరారు. మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి లక్ష్మి ప్రసాదు మాట్లాడుతూ మహిళ లేనిదే సమాజం లేదన్నారు. మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి శ్రీమతి పద్మ గారు మాట్లాడుతూ మహిళలు ఇంకా ఎదగాలని కోరారు. ఈ సందర్భంగా ఉత్తమ మహిళా ఉపాధ్యాయులను,సామాజిక కార్యకర్తలను ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు జిల్లా అధ్యక్షుడు ఎన్. రమణా రెడ్డి, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి జి సూర్యుడు రాష్ట్ర కౌన్సిలర్ శివయ్య ఆచారి,మురళీ, రాష్ట్ర కౌన్సిలర్, రాష్ట్ర మున్సిపల్ కమిటీ కన్వీనర్ ఫణి భూషణ్, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి వి.రాజశేఖర్ జిల్లా కార్యదర్శి జి.మల్లిఖార్జున, గంగాధర్, మహిళా కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అయ్యో.. చీనీ తోటకు నిప్పు



విశాలాంధ్ర - గార్లదిన్నె : గార్లదిన్నె మండలం పెనకచర్ల గ్రామానికి చెందిన రైతు రామాంజనేయులు చీనీ తోటకు గుర్తుతెలియని దుండగులు నిప్పు పెట్టారు. కాలిపోయిన చీనీ తోటను చూసి రైతు కంటతడి పెట్టాడు. చీనీ చెట్లకు నీటిని అందించడానికి పరిచిన డ్రిప్ వైర్లు అగ్నికి ఆహుతి అయ్యాయి. రూ.20 లక్షలు నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. రైతు విజ్ఞప్తి మేరకు పోలీసులు చీని తోటను పరిశీలించారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

మహిళల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

రజత పథకం సాధించిన శ్రీ సత్య సాయి జిల్లా హాకీ జట్టు

విశాలాంధ్ర - ధర్మవరం : హాకీ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో గుంటూరులోని నాగార్జున యూనివర్సిటీలో ఈనెల 6 వ తేదీ నుంచి 8వ తేదీ వరకు జరిగిన 15వ రాష్ట్రస్థాయి సీనియర్ పురుషుల హాకీ పోటీలలో హాకీ సత్య సాయి జిల్లా జట్టు ద్వితీయ స్థానం సాధించింది అని,క్వార్టర్ ఫైనల్ లో విజయనగరం జిల్లా పై3 గోల్స్ , సెమీ ఫైనల్ గుంటూరు జిల్లా జట్టు పై 3-1 గోల్స్ తేడాతో గెలుపొంది, ఫైనల్లో తిరుపతి జిల్లా జట్టుపై 6-2 గోల్స్ తో ఓటమి చెంది ద్వితీయ స్థానం సాధించడం జరిగిందని జిల్లా హాకీ జట్టును హాకీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు బివిఆర్ శ్రీనివాసులు, హాకి ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్,హాకి సత్య జిల్లా సెక్రటరీ,బి సూర్య ప్రకాష్, గౌరవాధ్యక్షులు బండి వేణుగోపాల్, పల్లెం వేణుగోపాల్ హాకీ సత్యసాయి జిల్లా ఉపాధ్యక్షులు గౌరీ ప్రసాద్,ఉడుముల రాము తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హాకీ జిల్లా చెట్టు ద్వితీయ స్థానం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్అస్లాం, ఊకా రాఘవేంద్ర, హాకీ సత్యసాయి జిల్లా జాయింట్ సెక్రెటరీ అరవింద్ గౌడ్,చందు, డైరెక్టర్లు మారుతి ప్రసాద్, అమునుద్దీన్,కిరణ్, ఇర్షాద్, హాకీ సత్యసాయి జిల్లాకోచ్ హ సేన్ ,తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

విశాలాంధ్ర-పుట్టపర్తి: జిల్లాలో ఎక్కడ కూడా బాల్య వివాహాలు జరగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ , ఎస్పి రత్న మహిళలకు పిలుపునిచ్చారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు బ్రాహ్మణపల్లి శ్రీనివాస ఫంక్షన్ హాలు నందుజ్యోతి ప్రజ్వలన చేసి మహిళా దినోత్సవ వేడుకలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు పల్లె రఘునాథ్ రెడ్డి, ఐసిడిఎస్ పిడి వరలక్ష్మి, డిఆర్డిఏ పిడి నరసయ్య డిపిఓ సమత, డిఎంహెచ్వో ఫిరోజ్ బేగం, జిల్లా మహిళ సమైక్య అధ్యక్షురాలు రాజేశ్వరి, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాలికలకు మైనార్టీ తీరిక ముందే పెళ్లిళ్లు చేస్తున్నారు.జిల్లా లో ఎక్కడ కూడా బాల్య వివాహాలు జరుగకుండా గ్రామంలోని ప్రతి ఒక్క మహిళా ప్రభుత్వానికి తోడ్పాటు అందించాలని కోరారు. బాల్య వివాహల వలన ఫలితంగా బాలికల అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. మాతృ మరణాల సంఖ్య కూడా పెచ్చరీల్లుతుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల హక్కులు సామాజిక ఆర్థిక సాంస్కృతిక రాజకీయ సహకారాలపై అవగాహన కల్పించడమే ప్రధాన

లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ మహిళల సంక్షేమానికి దివంగత ముఖ్యమంత్రి ఎన్ టి రామారావు అనేక సంక్షేమ పథకాలు అమలు చేశాడని కొనియాడారు ఒక మహిళ ఒక కుటుంబానికి గుండె కాయ లాంటిదని పేర్కొన్నారు.డిఆర్ డి ఏ ద్వారా మహిళా సంఘాల సభ్యులకు బ్యాంకు లింకేజి కింద రూ. 43 80 మందికి సుమారురూ . రూ.74 కోట్ల మెగా చెక్కును అందించడం జరిగింది. శ్రీనిధి ద్వారా 29 79 మందికి రూ. 29 .79 కోట్లు, మెప్మా ద్వారా 42 05 మందికి రూ. 21.34 కోట్లు, ఎమ్ ఎస్ ఎంఈ ద్వారా 5మందికి రూ. 60 లక్షలు, పరిశ్రమల శాఖ ద్వారా ముద్ర స్టాండప్ తదితర పథకాల ద్వారా 59 మందికి. రూ . 4 కోట్లు, పిఎం విశ్వకర్మ పథకం ద్వారా 160 మందికి రూ. 1 కోటి 15 లక్షల రూపాయల చెక్కులను ఆయా స్వయం సహాయక బృందాల సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జీఎం నాగరాజు, స్కిల్ డెవలప్మెంట్ అధికారి హరి కిరణ్, మెప్మా ప్రతినిధులు, డిఆర్డిఏ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మెగా డీఎస్సీ అభ్యర్థులకు ఆన్లైన్లో శిక్షణ

విశాలాంధ్ర-పెనుకొండ: మెగా డీఎస్సీ అభ్యర్థులకు త్వరలో డీఎస్సీ నోటిఫికేషన్ రానున్నందున బీసీ సంక్షేమ శాఖ ఉచిత డీఎస్సీ కోచింగ్ కొరకు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని ప్రకటన విడుదల చేశారు. టెట్ క్వాలిఫై ఆయన అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వాసులకు మాత్రమే బీసీ ఓబీసీ తరగతులకు చెందిన అభ్యర్థుల నుండి దరఖాస్తుల ఆహ్వానిస్తున్నామని, అభ్యర్థులు టెట్ క్వాలిఫై అయి నా సర్టిఫికెట్, కుల ధ్రువీకరణ పత్రము. ఆదాయ ధ్రువీకరణ పత్రము, రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, ఈనెల 10వ తేదీ నుంచి సత్య సాయి జిల్లా కేంద్రం నందు బీసీ సంక్షేమ శాఖ ద్వారా దరఖాస్తులు స్వీకరించ బడనని వారు తెలిపారు. మరిన్ని వివరాల కోసం కార్యాలయ ఫోన్ నెంబర్ 9392 1415 45 అనే నంబర్ నువ్వు సంప్రదించగలరని, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి నిర్మల జ్యోతి, పెనుకొండ బీసీ వెల్ఫేర్ అధికారి గంగాధర ఒక ప్రకటనలో విడుదల చేశారు.

స్త్రీ లేనిదే జననం లేదు..

విశాలాంధ్ర-ధర్మవరం: స్త్రీ లేనిదే జననము లేదు అని, గమనం లేదు అని, సృష్టి లేదు అని, కర్రెస్పాండెంట్ నిర్మలా జయచంద్ర రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని కాకతీయ విద్యా నికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో విద్యార్థులు ,ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ నిర్మలా జయ చంద్రారెడ్డి మాట్లాడుతూ నేడు దేశవ్యాప్తంగా మహిళలు అన్ని రంగాలలో రాణించడం ఎంతో సంతోషించదగ్గ విషయమని, పురుషులతోపాటు తాము కూడా అన్ని రంగాలలో ముందంజలో ఉన్నామని నిరూపించడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు సూర్య ప్రకాశ్ రెడ్డి, పద్మ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పేకాట స్థావరాలపై పోలీసుల దాడులు

విశాలాంధ్ర-బత్తలపల్లి: ధర్మవరం సబ్ డివిజన్ డిఎస్పి హేమంత్ కుమార్ ఆదేశాల మేరకు బత్తలపల్లి ఎస్సై సోమశేఖర్ తన సిబ్బందితో కలిసి శనివారం మండల కేంద్రంలోని తంబాపురం గ్రామ పరిసర ప్రాంతాలలో పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించారు. పేకాట ఆడుతున్న ఐదు మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 30 వేల 60 రూపాయలు నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై సోమశేఖర్ తెలిపారు.

చట్టాలను ఉపయోగిస్తే మంచి ఫలితాలు

విశాలాంధ్ర-ధర్మవరం: మహిళలకు గల చట్టాలను ఉపయోగిస్తే మంచి ఫలితాలు, చక్కటి న్యాయం జరుగుతుందని ఇన్నర్ వీల్ సభ్యులు, వీహెచ్ ఆర్ పి సి సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మండల పరిధిలోని పోతుల నాగేపల్లి గ్రామములో గల సచివాలయంలో లీగల్ అవేర్నెస్ ప్రోగ్రాము ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళలందరికీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన చట్టాల పట్ల అవగాహన తప్పనిసరి అని, ఆరోగ్యం పట్ల శ్రద్ధ, పరిశుభ్రత, వచ్చదనం పెంచుకోవడానికి తగిన సూచనలను ఇవ్వడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఆటల పోటీలు మెడికల్ చెకప్ ను వైద్యులచే చేయించి ఆరోగ్య అవగాహన పట్ల పలు జాగ్రత్తలు కూడా వివరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలందరూ కూడా చాలా ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు.

ఉచితంగా ఆర్టీసీ బస్సు ప్రయాణం

విశాలాంధ్ర-ధర్మవరం: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఆర్టీసీ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశం మేరకు మార్చి నెల 17వ తేదీ నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహిస్తున్న దృష్ట్యా, ధర్మవారమునకు పరీక్షలు రాసే విద్యార్థులకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణమును నిర్వహించడం జరుగుతున్నదని డిపో మేనేజర్ సత్యనారాయణ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్యను ఆధారం చేసుకొని తగిన బస్సులను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:45 నిమిషాల వరకు ఆర్టీసీ బస్సులు విద్యార్థులకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఉచిత బస్సులలో అల్ట్రా పల్లె వెలుగు పల్లె వెలుగు ఆర్డినరీ సర్వీసులలో ఎటువంటి బస్సు పాస్ లేకపోయినా విద్యార్థుల పరీక్ష హాల్టికెట్ ను కండక్టర్ కు చూపించినచో ఉచిత ప్రయాణం ఉంటుందని తెలిపారు. పరీక్ష తేదీలలో పబ్లిక్ సెలవులు లేదా సాధారణ సెలవులు ప్రకటించినప్పటికీ ఉచిత సౌకర్యం అన్ని పరీక్ష రోజులలో అందించబడునని తెలిపారు. ఈ ఉచిత ప్రయాణం గూర్చి నోటీసు బోర్డులను గేట్ మీటింగ్ ల ద్వారా ఆర్టీసీ సిబ్బందికి తెలుపుతూ ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. డ్రైవర్లు కండక్టర్లు ఎటువంటి ఫిర్యాదులు రాకుండా జాగ్రత్తలు వహించాలని తెలపడం కూడా జరిగిందని తెలిపారు.

మామిడి తోటకు నిప్పంటించిన దుండగులు

విశాలాంధ్ర-గుడిబండ: మండలంలోని మందలపల్లి గ్రామానికి చెందిన రైతులు మద్దనకుంటప్ప,సన్నమారప్ప, చిక్కన్నలకు చెందిన మామిడి తోటలో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించడంతో మామిడి చెట్లు పూర్తిగా కాలిపో యాయి. ఈ క్రమంలో రైతులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించ దంతో హుటాహుటిన అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గుర్తుతె లియని వ్యక్తులు నిప్పంటించడంతో మామిడి తోటలు పూర్తిగా కాలిపోయి తీవ్రంగా నష్టపోయామని, తమను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

రాజీ మార్గమే రాజమార్గం

విశాలాంధ్ర-ధర్మవరం : రాజీమార్గమే రాజమార్గమని సీనియర్ సివిల్ జడ్జ్ గీతావాణి, జూనియర్ సివిల్ జడ్జ్ హరీష్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ధర్మవరం కోర్టులలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ జాతీయాల్లో మెగా అదాలతో ఇచ్చిన తీర్పులు తప్పనిసరిగా తుది తీర్పులు అవుతాయని తెలిపారు. ఈఅదాలత్ కార్యక్రమాన్ని కక్షిదారులు, పోలీసులు, న్యాయవాదులు సమన్వయంతో, సహాయ సహకారాలతో విజయవంతం చేసినందుకు ప్రత్యేకంగా వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ లోక్ అదాలతో విడాకుల కేసులు3, బ్యాంకు రుణం కేసులు 2(42 వేల రూపాయలు), ప్రీ ఎడ్యుకేషన్ కేసు 01,(రెండు లక్షల రూపాయలు), సీసీ జరిమానాలు 4(13000 రూపాయలు), ఈ పీ కేసులు 01 (ఒక లక్ష 19 వేల రూపాయలు), భరణం కేసులు 01, భూమి పరిష్కారం కేసులు3, గొడవ కేసులు 126, సారాయి కేసులు 65 (1,91,000 రూపాయలు), ఇసుక రవాణా కేసులు 14 (1,84,000), పేకాట కేసులు 88 (1,50,000 430 రూపాయలు), మొత్తం విరిసి 308 కేసులు పరిష్కారం కావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు అబ్దుల్లా, రంగరాజ బట్టర్, రామాంజనేయులు, శంకరయ్య లతోపాటు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

మహిళల పాత్ర అమూల్యమైనది

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ఎన్డిఏ కార్యాలయం నందు మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలువురు మహిళలను ఘనంగా సన్మానించి, హరీష్ బాబు మహిళలకు మంత్రి సత్య కుమార్ యాదవ్ తరఫున అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ "మహిళలు సమాజానికి వెన్నెముక వంటివారు. నేటి ఆధునిక యుగంలో వారు అన్ని రంగాల్లోనూ తమ ప్రతిభను చాటుకుంటూ పురోగమిస్తున్నారు.అనంతరం బిజెపి మహిళ మోర్చా నాయకురాలు విజయలక్ష్మి మాట్లాడుతూ, ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవం వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమం నిర్వాహకురాలు శారద,మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు,ధర్మవరం పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర్, సాకే ఓబులేష్, రూరల్ అధ్యక్షులు గోట్లూరు చంద్ర, బిజెపి మహిళ మోర్చా నాయకురాలు విజయలక్ష్మి, బిజెపి మహిళ నాయకురాలు కంచం లీలావతి, జయలక్ష్మి, జింక వసుంధర, భారతి బిజెపి నాయకులు డోలా రాజారెడ్డి ఢిల్లీ శ్రీనివాసులు, కృష్ణాపురం జమీర్ అహ్మద్ ,అంగజాల రాజు, డీ చెర్లోపల్లి నారాయణస్వామి తోపాటు కార్యకర్తలు మహిళా కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

విశాలాంధ్ర-నంబులపూలకుంట: మండల కేంద్రంలో ఆర్డీటీ సంస్థ ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.స్థానిక పోలీస్ స్టేషన్ నుండి అంబేద్కర్ నగర్ ఆర్డీటీ కమ్యూనిటీ భవనం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ నగర్ కాలనీ మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆర్వైడిటి ధనలక్ష్మి,హెచ్చార్డీ నరసింహులు,సివో గంగాద్రి,సిబిటి నవీన్ కుమార్,సర్పంచ్ అంజినమ్మ తదితరులు మహిళలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - హిందూపురం : పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి టిఎన్. దీపిక ఆధ్వర్యంలో శనివారం మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు ఉషాశ్రీ చరణ్, దీపిక కేక్ కటింగ్ చేసి మహిళలందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు లక్ష్మి, రాధమ్మ, సర్పంచులు లలితమ్మ, వై ఎన్. భాగ్యమ్మ, కో-ఆప్షన్ కాంతమ్మ, సాహెరా భాను, కవితా రెడ్డి, సిద్ధగంగమ్మ, హరిత రెడ్డి, హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-బత్తలపల్లి: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం స్థానిక ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో నరసింహనాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సాధికారత సమాజంలో వారి పాత్ర ,ప్రాముఖ్యతలపై వారు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహనాయుడు, ఏవో శ్రీనివాసులు, ఎమ్మార్వో స్వర్ణలత, జడ్పిటిసి కోటి సుధా, ఎంపీపీ బగిరి త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - అగళి : ఆగలి మండలంలోని పలు ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలతో పాటు విజ్ఞాన భారతి పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శివకుమార్ మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో పురుషులతో పోటీ పడుతున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో పని చేస్తున్న మహిళా ఉపాధ్యాయులను పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల్లోని ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మహిళా ఉపాధ్యాయులు శివకుమార్, మహిళా ఉపాధ్యాయులు చంద్రకళ, కవిత, సన్నమ్మ, ఉపాధ్యాయులు నందీష్, గురుమూర్తిలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-ముదిగుబ్బ: స్థానిక పివి యస్ పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ పివి నాయుడు మాట్లాడుతూ ఏ నాగరికత అయినా అభివృద్ధి చెందాలంటే అందులో మహిళలు పాత్ర గణనీయంగా ఉంటుందని, గతంలో అన్ని రకాల వివక్షలనూ ఎదుర్కొని కూడా నేడు మహిళలు అన్ని రంగాల్లోనూ అభివృద్ధి పదంలో ముందుకు వెళ్లడం సంతోషం కలిగిస్తుందని తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన పలు సాంస్కృతిక కార్యక్రమాలలో మహిళా ఉపాధ్యాయులు,మరియూ మహిళా సహాయక సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ పివి నాయుడు , ఉపాధ్యాయబృందము మరియూ విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-మడకశిర: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మడకశిర పట్టణంలోని ఉపాధ్యాయ భవనంలో ఆర్.జి.పవిత్ర ఆధ్వర్యంలో శనివారం మహిళా సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా డీఎస్పీ ఉదయ పావని హాజరై కేక్ కట్ చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఫోర్డ్ స్వచ్ఛంద సంస్థ కూడా హాజరై మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ట్రైనీ డీఎస్పీ ఉదయ్ పావని,సీఐ, రాజకుమార్,ఎన్ ఎఫ్ఐడబ్ల్యూ మహిళా నాయకురాలు అర్ జి. పవిత్రలు మాట్లాడుతూ మాహిళా సాధికారిత అనే పదం కేవలం మాటలకే పరిమితం కాకుండా ఆచరణలో సైతం ముందుకు పోతున్నామన్నారు. దీనిలో భాగంగానే ప్రతి మహిళ ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫోర్డ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ కె.బద్రిష్, ఆర్ డి టి రీజనల్ డైరెక్టర్ మల్లికార్జున, ఫోర్డ్ సంస్థ మేనేజర్ కె.అశ్వర్థ్ నారాయణ, గర్ల్స్ హైస్కూల్ హెచ్ఎం శకుంతల, అంగన్వాడీ యూనియన్ అధ్యక్షురాలు శ్రీదేవి, ఫోర్డ్ సంస్థ అనిత, ఏఎన్ఎం కవిత, నాగేశ్వరి, సాకమ్మ, గీత, బీసీ హాస్టల్ వార్డెన్ సునీత,అక్కమ్మ, రూప,రంగమ్మ,నాగరత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-రొద్దం: అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని స్థానిక కస్తూరిబా బాలికల గురుకుల పాఠశాలలో శనివారం బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ నాగరత్నమ్మ అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడుతూ దేశం మహిళలను గౌరవించడం ఒక సామ్రాజ్య సామాజిక బాధ్యతగా భావించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రూప, మాజీ ఎంపీపీ సుబ్బరత్నమ్మ, సీనియర్ తెలుగుదేశం నాయకులు చంద్రమౌళి, సహానాభాను బాబు ప్రసాద్, రవికుమార్, నరసింహప్ప, రామకృష్ణ, తిరుపతయ్య, దుర్గప్ప, స్థానిక గ్రంథాల అధికారి నాగరాజు, అంజనప్ప, రామాంజి తదితరులు ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా సాధికారతే ధ్యేయం

విశాలాంధ్ర-కదిరి: మహిళలు సమాజానికి వెన్నెముక వంటి వారని మహిళా సాధికారతే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా పట్టణంలో పి వి ఆర్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ మహిళలకు సమాజంలో అన్ని రంగాలలో సమాన అవకాశాలు పొందడానికి, ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదుగుదల కోసం నందమూరి తారకరామారావు, ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసి మహిళలను శక్తీవంతంగా ఉండానికి వారు చేసిన కృషి అమోగం అన్నారు. ఈ సందర్భంగా మహిళలంద రికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వివి ఎస్ శర్మ, మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్,ఎంపిడిఓ పొలప్ప, ఎం ఈ ఓ చెన్నకృష్ణ, ఓబుల్ రెడ్డి, డైమండ్ ఇర్ఫాన్, పాల్గొన్నారు.

పంచాయతీ సెక్రెటరీపై కేసు నమోదు

విశాలాంధ్ర-పుట్టపర్తి : మండలంలోని పెదపల్లి సచివాలయంలో తమ ఇంటికి ఆస్తి విలువ పత్రం కొరకు వెళ్లిన దళితులు రంగప్ప, తిప్పయ్యల ను అక్కడ పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శి గోపాల్ రెడ్డి కులం పేరుతో నానా దూర్భాషలాడి, వారిపై దాడి చేయడాన్ని ఎమ్మార్పీఎస్,ఎస్సీ,ఎస్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. శనివారం బాధితులతో కలిసి పుట్టపర్తి ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ నాయకులు మాట్లాడుతూ ఇటీవల శ్రీ సత్యసాయి జిల్లాలో దళితులపైన, అనగారిన వర్గాలపైన అక్రమ కేసులు, దాడులు తీవ్రమైతున్నాయని వాటిని వెంటనే అరికట్టే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెదపల్లి సచివాలయంలో దళితులపై దాడి చేసిన పంచాయతీ కార్యదర్శి పై పుట్టపర్తి రూరల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయిందని తెలిపారు. కావున ఉన్నతాధికారులు అతన్ని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాధికారులే సామాన్యమైన ప్రజలపై,దళితులపై ఇలా దాడి చేయడానికి ఖండిస్తూ సోమవారం ఎస్సీ,ఎస్టీ,ఎంఆర్పిఎస్ సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు లోచర్ల నరసింహులు,వెంకటరాముడు, మాతంగి తిప్పన్న,పైపల్లి నరసింహ, కేశప్ప, కేఎస్.బాబు, ఓబుల్ కుమార్, పెద్దన్న, ఎస్.టి.డి నరసింహులు, ఫోటో సాయి, గిరిజన నాయకుడు రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

విశాలాంధ్ర-ధర్మవరం: మహిళలు అన్ని రంగాలలో రాణించాలని సీనియర్ సివిల్ జడ్జి గీతావాణి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ హరీష్ తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టులో ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా కోర్టులోని మహిళా న్యాయవాదులతో పాటు కోర్టు న్యాయవాదులు జడ్జి గీతా వానికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు అని తెలియజేశారు. అనంతరం జడ్జి గీతావని మాట్లాడుతూ నేడు దేశ, రాష్ట్రస్థాయిలలో మహిళలు అన్ని రంగాలలో తమదైన శైలిలో ఉంటూ దేశ, రాష్ట్ర, సమాజం, కుటుంబ అభివృద్ధికి తోడ్పడుతున్నా రని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోర్టు మహిళా న్యాయవాదులతో పాటు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ పదవి వరించాలని ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-రొళ్ల : తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ మడకశిర అభివృద్ధికి తోడ్పాటు అందించే గుండుమల తిప్పేస్వామికి మరో మారు శాసనమండలి సభ్యునిగా పదవి వరించాలని శనివారం స్థానిక శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాల్లో రొళ్ల మండల టిడిపి నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు సహకారంతో ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ పదవి రావాలని కోరుతూ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ దాసిరెడ్డి, తెదేపా టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర కార్యదర్శి బి.యస్ గురుమూర్తి,తెదేపా మండల కార్యదర్శి జి.కె ఈరన్న, మాజీ ఎంపీపీ పాండురంగప్ప నియోజకవర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి, నియోజకవర్గ ఎస్సీ సెల్ కార్యదర్శి నారాయణప్ప, గుడ్డగురికి యూనిట్ ఇంచార్జ్ హేమంత్ కుమార్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు బాలకృష్ణ, ఆస్పత్రి కమిటీ మెంబర్ రమేష్,యూనిట్ ఇంచార్జ్ దొమ్మరహట్టి వెంకటేష్,నియోజకవర్గ తెలుగు ఉపాధ్యక్షులు తూబినకుంట నాగేంద్ర, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు హనుమంతనాయక్,తెదేపా యూత్ అధ్యక్షులు నాగేష్ నాయకులు రాజు,నాగరాజు మారన్న,నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

గాండ్ల మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

విశాలాంధ్ర బ్యూరో - అనంతపురం : ప్రపంచంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్య , ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో గాండ్ల తెలికుల మహిళలందరూ రాణించాలని, ఆధునికతను అంది పుచ్చుకుని శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకుని పురోగమించాలని గాండ్ల తెలికుల రాష్ట్ర నాయకురాలు చిత్రచేడు విశాలాక్షి పిలుపునిచ్చారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరంలోని హౌసింగ్ బోర్డ్ లో ఉన్న విజయనగర లా కాలేజీలో అఖిల గాండ్ల తెలికుల ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సంక్షేమ సంఘం (ఏ జి టి యు పి ఎస్ ఎస్) ఆధ్వర్యంలో రాష్ట్ర మహిళ కార్యదర్శి కాలసముద్రం విజయలక్ష్మి అధ్యక్షతన మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిత్రచేడు విశాలాక్షి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. మహిళలు రాజకీయ రంగంలో ఇంకా వెనుకబాటు తనంతో ఉన్నారని, చురుకుగా ఉంటూ, కుటుంబ సభ్యుల సహాయ సహకారాలతో ముందడుగు వేయాలని, తాను ఈ స్థితిలో ఉండటానికి తన కుటుంబ సభ్యులు అందించిన ప్రోత్సాహమేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఏజిటియుపిఎస్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కాలసముద్రం విజయలక్ష్మి (టీచర్) అధ్యక్షతన, జిల్లా అధ్యక్షుడు జి నరసింహుడు, ప్రధాన కార్యదర్శి గవ్వల రమేష్ బాబు నేతృత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రణకుమార్, రత్నమ్మ దంపతుల కుమార్తె చిన్నారి గగన శ్రీ, కాలసముద్రం శ్రీనివాసులు- కాలసముద్రం విజయలక్ష్మి దంపతుల మనుమరాలు చిన్నారి యశస్విని చేసిన నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ, ప్రైవేటు రంగాలతో పాటు స్వచ్ఛంద సంస్థల్లో సేవలందించిన 20 మంది మహిళలను శాలువాలు, మొమెంటోలతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు తమ వృత్తి, ఉద్యోగాల్లో అనుభవాలను వివరించారు. ఈ కార్యక్రమానికి ఏ జి టి యు పి ఎస్ ఎస్ రాష్ట్ర మీడియా సెక్రెటరీ కెపి కుమార్, జిల్లా కోశాధికారి సూర్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చికిచెర్ల నాగరాజు, మల్లికార్జున, ఉపాధ్యక్షుడు బసవరాజు, పుల్లయ్య, పెరవల్లి రమేష్, ఉషారాణి, సుభద్ర, గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం అనంతపురం జిల్లా గౌరవాధ్యక్షులు సుభాష్ చంద్రబోస్, ప్రధాన కార్యదర్శి వెంకట్రాముడు, రామాంజనేయులు,పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

జాగిలం డాలి సేవలు మరువలేనివి

విశాలాంధ్ర-అనంతపురం క్రైం: పోలీసు జాగిలం డాలీ జిల్లా పోలీసుశాఖకు అందజేసిన సేవలు మరువలేనివని జిల్లా ఎస్పీ పి.జగదీష్ పేర్కొన్నారు. గత 11 సంవత్సరా లుగా జిల్లా పోలీస్ శాఖకు సేవలందించిన డాలీ పదవీ విరమణ పొందింది. స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో శనివారం పదవీవిరమణ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా ఎస్పీ పి.జగదీష్ చేతుల మీదుగా డాలీకి సన్మానం చేశారు. హ్యాండ్లర్ నాగభూషణను అభినందించి మెమొంటో అందజేశారు. ఎస్పీ మాట్లాడుతూ 2014 సంవత్సరంలో 6నెలల వయస్సు ఉన్నప్పుడు ఈ జాగిలాన్ని అనంతపురం జిల్లాకు కేటాయించారు. హత్యలు, దోపిడీలు, దొంగతనాలు, తదితర నేరాల ఛేదింపులో క్రియాశీలక పాత్ర పోషించి జిల్లా పోలీసు అధికారులకు తోడ్పడింది అన్నారు. దాదాపు 300 పైగా నేరాలు జరిగిన ఘటనా ప్రదేశాలలో ఈజాగిలం అటెండ్ అయ్యి చెప్పుకోదగ్గ సుమారు 30 నేరాల ఛేదింపునకు సహకరించింది. ఈకార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా, అనంతపురం అర్బన్ డీఎస్పీ శ్రీనివాసరావు, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, ఆర్ ఐ లు మధు, బాబు, రాముడు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోకనాథ్, గాండ్ల హరినాథ్, శ్రీనివాసుల నాయుడు, లక్ష్మినారాయణ, ఆర్ ఎస్ ఐ లు జాఫర్, మగ్బూల్, రమేష్ నాయక్, బాబ్జాన్, డాగ్ స్క్వాడ్ ఇన్చార్జి సూర్య నారాయణ, హ్యాండ్లర్ నాగభూషణ, తదితరులు పాల్గొన్నారు.

సజావుగా ఇంటర్మీడియట్ పరీక్షలు

విశాలాంధ్ర -అనంతపురం : ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి అధికారులను ఆదేశించారు. శని వారం అనంతపురం నగరంలోని శ్రీ సత్యసాయి బాలికల జూని యర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ మొదటి సంవ త్సరం పరీక్షలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను ఎలాంటి ఇబ్బంది లేకుండా జాగ్రత్తగా నిర్వహిం చాలని, విద్యార్థులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు ఉండాలన్నారు. శనివారం జరిగిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు (జనరల్ విద్యార్థులు) 20,313 గాను 19,829 మంది హాజరు కావడం జరిగిందని జిల్లా పరీక్షల నిర్వహణ కమిటి ప్రాంతీయ పర్యవేక్షణాధికారి, కన్వీనర్ యం.వెంకటరమణ నాయక్ తెలిపారు. 484 మంది గైర్హాజర్ కావడం జరిగిందన్నారు. ఒకేషనల్ విద్యార్థులు 2,438 గాను, 2,301 మంది హాజరు అయ్యారని, 137 మంది గైర్హాజర్ అయ్యారని తెలిపారు. అనంతపురము పట్టణములో ఇద్దరు విద్యార్థులను మాల్ ప్రాక్టీస్ క్రింద బుక్ చేయడం జరిగిందన్నారు. కన్వీనర్ %ఽ% ప్రాంతీయ పర్యవేక్షణాధికారి 04 పరీక్షా కేంద్రాలను, పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు 4 పరీక్షా కేంద్రాలను, సిట్టింగ్ స్క్వాడ్ సభ్యులు 10 పరీక్షా కేంద్రాలను, ఫ్లైయింగ్ స్క్వాడ్ సభ్యులు 14 పరీక్షాకేంద్రాలను, కస్టోడియన్లు 13 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు.

టీడీపీకి మహిళలే బలం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ మహిళల శక్తి ముందు ఏది కూడా నిలబడదని తెలిపారు.కూటమి ప్రభుత్వం ఈ స్థాయిలో భారీ విజయం సాధించిందంటే మహిళలు పెద్ద ఎత్తున ఆశీర్వదించడం వలనేనని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ పాల్గొని నియోజకవర్గ మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యం ఉండేలా చేసింది తెలుగుదేశం పార్టీనేనన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని టిడిపి సీనియర్, జూనియర్ మహిళలు, నాలుగు మండలాల టిడిపి లీడర్లు పాల్గొన్నారు.

హక్కులను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-ధర్మవరం: చట్టము ఇచ్చిన మహిళా హక్కులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కరెస్పాండెంట్ డోలా పెద్దిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని మెయిన్ రోడ్ సుదర్శన్ కాంప్లెక్స్ లో గల శ్రీ సత్య కృప మహిళా డిగ్రీ కళాశాలలో బాలికలు, మహిళా అధ్యాపకులు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి బాలికలకు కరస్పాండెంట్ డోలా పెద్దిరెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం క్విజ్ పోటీలను కళాశాలలో నిర్వహించి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నేడు మహిళలు దేశవ్యాప్తంగా అన్ని రంగాలలో రాణించడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీలు పాల్గొన్నారు.

శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాలలో మహిళా దినోత్సవ వేడుకలు... అన్ని రంగాలలో ప్రస్తుతం భారతదేశంలో మహిళా శక్తి ఎనలేనిది అని, దాదాపుగా అన్ని రంగాలలోనూ మహిళలు ఉన్నత స్థాయిలో ఉండటం చాలా ఆనందదాయకం అని శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ భాస్కర్ రెడ్డి, డైరెక్టర్ బాలం లక్ష్మీనారాయణ రెడ్డి, ప్రిన్సిపాల్ కరణం హర్షవర్ధన్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా అధ్యాపకులు శిరీష,ముంతాజ్ ,విద్యార్థినుల చేత కేకును కట్ చేయించి ,శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇంటిని పాలించే మహిళలకు దేశాన్ని పాలించటం పెద్ద కష్టం కాదని అందుకు నిదర్శనమే భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము,దేశ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఢిల్లీ, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రులు అని మన రాష్ట్ర గృహ మంత్రి కూడా మహిళ అని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి రమేష్,అధ్యాపకులు కృష్ణయ్య,హరీష్ విద్యార్థులు పాల్గొన్నారు.

సమాజ శ్రేయస్సుకు సమిష్టిగా పోరాడాలి

విశాలాంధ్ర-రాయదుర్గం :అఖిలభారత బహుజనల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక సంస్థలు అన్ని ఏకమై సమిష్టిగా పోరాడాలని రాయదుర్గంలోని దాసప్ప రోడ్డు లోని సామాజిక భవనంలో ఇండియన్ యాక్ట్స్ అవేర్నెస్ వాలంటరీ ఆర్గనైజేషన్ రాయలసీమ రీజినల్ చైర్మన్ బొమ్మిశెట్టి వెంకటరమణ బాబు పిలుపునిచ్చారు. సామాజికవేత్తల రాష్ట్రస్థాయి సమావేశంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ మనవల ఆంజనేయులు, విశిష్ట అతిథి మనవ హక్కులకై పోరాడు సాధించి ఉద్యమ సంస్థ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు అయ్యంకి సురేష్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా అయ్యంకి సురేష్ బాబు మాట్లాడుతూ స్థానికంగా ఉన్న ఉద్యమ సంస్థలు సామాజిక కార్యకర్తలు ఇతర పార్టీలలో ఉండి సమాజ శ్రేయస్సుకు కృషి చేస్తున్న ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పోరాటాలుగా కాక ఏకతాటిపైకి వచ్చి బడుగు, బలహీన, పేద వర్గాలలోని న్యాయ పోరాటాలు చేయాలని పిలుపిచ్చారు.

జీతాలు పెంచేలా జీఓలు అమలు చేయాలి

విశాలాంధ్ర-రాప్తాడు : గ్రామాల్లో పంచాయతీ కార్మికుల జీతాలు పెంచేలా 551,132, 57, 680 జీఓలను అమలు చేయాలని సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు టి.రామాంజనేయులు డిమాండ్ చేశారు. మాట్లాడుతూ రాప్తాడు మండల కేంద్రంలో పంచాయతీ కార్మికుల జీతాలు పెంచాలని, 551,132, 57, 680 జీవోలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం రాప్తాడులో ఈనెల 17వ తేదీ విజయవాడలో జరగనున్న మహాధర్నాకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు లక్ష్మీదేవి, పెద్దక్క ఓబులమ్మ, పోతలయ్య, తదితరులు పాల్గొన్నారు.

మహిళా కానిస్టేబుళ్లకు సన్మానం

విశాలాంధ్ర-రాప్తాడు : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాప్తాడు పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీసులను సిఐ టీవీ శ్రీహర్ష ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. విధుల్లో మహిళా పోలీస్ పాత్ర ఎనలేనివని కొనియాడారు.

పని ఒత్తిడి తగ్గించండి

విశాలాంధ్ర-పుట్టపర్తి: గ్రామ సర్వేలకు పని ఒత్తిడి తగ్గించాలని మేము మనుషులమే మరమనుసులు కాదని గ్రామ సర్వేయర్లు వాపోయారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ ఒకటి కాదు రెండు కాదు పది రకాల పనులు అప్పగించి నిర్ణీత వ్యవధిలో పూర్తి చేయాలంటే ఎలా చేయాలో దిక్కుతోచడం లేదన్నారు.అందుకు అనుగుణంగా మావద్ద సాంకేతికతను ఉపయోగించుకునేందుకు పరికరాలు లేవని, పని భారం తగ్గించాలన్నారు. ప్రతిరోజు నిర్ణీత సమయంలో రీ సర్వే ఇన్ని ఎకరాలు పూర్తి చేయాలని లక్ష్యం విధిస్తున్నారని , ల్యాప్ టాప్ మండలానికి ఒకటి ఇచ్చి ఈ పనిని ఎప్పటికప్పుడు క్రోడీకరణ చేయాలంటే ఎలా అంటూ గోడు వెళ్ళబోసుకుంటున్నారు. పి జి ఆర్ ఎస్ కు రాకపోతే మెమో ఇస్తామని ఒక వైపు తహసీల్దార్లు, రీ సర్వే చేయకపోతే షోకాజు నోటీసు ఇస్తామని ఎంఎస్ ఒత్తిడి చేస్తారన్నారు .రోజుకు 20 ఎకరాలు రీ సర్వే చేయాలంటూ ఇలా పని భారం మోపడంతో ఉక్కిరి బిక్కిరి అవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు.గత ప్రభుత్వ హయాంలోనూ మాకు ఫలానా సమస్యలు ఉన్నాయని విన్నవించుకున్నాం అయినప్పటికీ పట్టించుకోలేదు ప్రస్తుత ప్రభుత్వం కూడా యధాతథంగా వ్యవహరిస్తుండడం వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారన్నారు.రెవెన్యూ రికార్డుల్లో తాతల కాలం నుంచి తప్పులు పేరుకుపోయాయని వాటిని సరి చేయకుండా ఫీల్డ్ లో మా మీద ఒత్తిడి తీసుకొస్తే మేమేం చేయగలమని ప్రశ్నిస్తున్నారన్నారు .రెవిన్యూ లో జరిగే తప్పులన్నిటికీ మమ్మల్ని బాధ్యులు చేస్తున్నారని,పదోన్నతులు లేని ఉద్యోగంలో కొనసాగుతున్నామని మమ్మల్ని అధమ స్థానంలో చూస్తున్నారని వాపోతున్నారు.

సమస్యలపై జాయింట్ కలెక్టర్ కు వినతి.....గ్రామ సర్వేయర్లు పుట్టపర్తి కలెక్టరేట్ లో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ను కలిసి సమస్యలు విన్నవించారు. మా సమస్యలు సావధానంగా విన్న జాయింట్ కలెక్టర్ సానుకూలంగా స్పందించారని ప్రభుత్వం దృష్టికి సమస్యలను తీసుకెళ్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే మా సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 9వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా నిరసన తెలియజేసి సీఎం ,డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్తామని జిల్లా గ్రామ సర్వేయర్ల సంఘం సభ్యులు పేర్కొన్నారు. ఎఫ్ఓపి ప్రకారం రోజుకు 20 ఎకరాలు చేయాల్సి ఉంటే 100 ఎకరాలు 600 ఎకరాలు చేయమంటారు, రీసర్వేకి వీఆర్వోలు హాజరు కావడంలేదని, ఒకేసారి వివిధ రకాలైన పనులు తగిన సమయం ఇవ్వకుండా సమయపాలన లేకుండా రాత్రిళ్ళు కూడా చేయాలంటున్నారని వాపోయారు. రెవెన్యూ డిపార్టుమెంటు ఫ్రీహోల్డ్ రైట్స్ అనే కేవలం సెట్ ఆఫ్ రికార్డ్ వర్క్ ఆగస్టు నెల నుండి దాదాపు 7 నెలలు గా ఇప్పటికీ చేస్తున్నారు అలాంటిది తర తరాలు శాశ్వితమైన రికార్డ్స్ చేసే రీసర్వేకి ఎందుకు టైం ఇవ్వకుండా సవంత్సరాల తరబడి చేసే పనిని నెలల్లో అయిపోవాలని ఒత్తిడి చేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

రైల్వే అండర్ పాస్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్

విశాలాంధ్ర-కొత్త చెరువు: కొత్త చెరువు రైతుల సౌకర్యార్థం రూ.3కోట్లతో రైల్వే పాస్ నిర్మాణ పనులు కు సెంట్రల్ రైల్వే అధికారులు ఆమోదం తెలిపారు. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేక చొరవతో పెనుగొండ రోడ్డు నందు రైల్వే స్టేషన్ అవతల వైపు రైతుల పొలాలకు వెళ్లేందుకు కొత్త చెరువు రైల్వే అండర్ పాస్ నిర్మాణానికి కేంద్ర సహాయమంత్రి సోమన్న ఆదేశాల మేరకు బెంగళూరు సదరన్ రైల్వే అధికారులు శనివారం కొత్తచెరువు కు విచ్చేశారు. రైల్వే అండర్ పాస్ కింద భారీగా నిలుస్తున్న వర్షపు నీరు బయటకు పంపించేందుకు ప్రత్యేక పైప్లైన్ ను ఏర్పాటు చేయనున్నారు అదేవిధంగా రైతుల పొలాలకు వెళ్లేందుకు రైల్వే లైన్ కింద 20 అడుగుల వెడల్పుతో 11 అడుగుల ఎత్తుతో అదనంగా

నూతన అండర్ పాస్ నిర్మాణానికి కేంద్ర రైల్వే అధికారులు రూ.3 కోట్లతో పనులు చేపట్టి అత్యంత త్వరగా పనులు పూర్తి అయ్యేలా రైల్వే అధికారులు తీసుకున్నారు. కేంద్ర రైల్వే అధికారులు ఆమోదించిన ఈ పనులను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి రైల్వే ఇంజనీరింగ్ అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

సమగ్ర విచారణ చేపట్టాలి

విశాలాంధ్ర - గుంతకల్ : వైఎస్ఆర్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక పార్టీ కార్యాలయం లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. సమాజం లో మహిళల పాత్ర ఎనలేనిది అని వివరించారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కేక్ కట్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బహుమతులు అందజేసిన ఏఎస్ఐ రమణ

విశాలాంధ్ర-గుడిబండ: మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో వివిధ పాఠశాలకు చెందిన విద్యార్థులకు ఎస్సై రాజకుల్లయప్ప వ్యాసరచన పరీక్షలు నిర్వహించారు. వ్యాసరచన పోటీలో ఉత్తీర్ణత చెందిన మహాత్మ కస్తూరిబా గాంధీ విద్యార్థులకు ఏఎస్ఐ రమణ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ మహమ్మద్ రఫిక్ భాష, కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

హక్కుల సాధనకై పోరాడుదాం

విశాలాంధ్ర బ్యూరో - అనంతపురం: పాలకులు మహిళా హక్కులను నెరవే ర్చడంలో పెద్ద ఎత్తున విఫలం చెందా రని మన న్యాయమైన హక్కుల కోసం పోరాడాలని అనంతపురం జిల్లా మహి ళా సమాఖ్య జిల్లా అధ్యక్ష, కార్యదర్శి పార్వతీ ప్రసాదు, పద్మావతి పిలుపు నిచ్చారు. శనివారం సిపిఐ ఆఫీసులో జరిగినఅంతర్జాతీయ మహిళా దినోత్స వం ఘనంగా జరిగింది. ముందుగా మహిళా సమాఖ్య జెండాను మహిళా సమాఖ్య సంఘం మాజీ జిల్లా కార్య దర్శి వరలక్ష్మి జెండా ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడు తూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ మహిళా కార్మిక హక్కుల కోసము, హింసకు గురౌతున్న వారిని కాపాడుటలో మహి ళా సమాఖ్య అగ్రబాన ఉంద న్నారు. గౌరవమైన స్వేచ్ఛ, స్వాతం త్ర్యము ఉండాలనేది అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఉద్దేశ్యమన్నారు ప్రస్తుతం విద్య, వైద్య, సాంకేతిక పరి జ్ఞానం సమాజానికి అందించే వాటిలో కూడా అగ్రబాన వున్న విషయం అందరికీ తెలుసున్నారు. గత ఎన్నికల సందర్భం గా ప్రస్తుత పాలకులు మహిళలకు ఇచ్చిన హామీల సాధనకై ఐకమత్యంతో మహిళలందరిని

కలుపు కొని ఉద్యమాలు చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షురాలు జానకి, లక్ష్మీదేవి, యశో ద, కమ్మక్క సునీత, బేగం, రాణి, సు జాత,భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

మహిళలతోనే సుస్థిరాభివృద్ధి

విశాలాంధ్ర - జెఎన్టియుఏ : మహిళలతోనే సుస్థిరాభివృద్ధి సాధ్యమని శ్రీ బాలాజీ ఎంబీఏ కళాశాల ప్రిన్సిపల్ డా సుబ్బారావు పేర్కొన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని కళాశాలలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మా, ఏపీ హెూంశాఖ మంత్రి అనిత, సబిత, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి మహిళ శక్తిగా.. దేశభిన్నతకు తోడ్పాటునందిస్తూ తమదైన ముద్రను చాటుతూ ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక మహిళా బృందం పాల్గొన్నారు.

వడ్డెర్లకు చట్టసభల్లో ప్రాధాన్యత కల్పించాలి

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ వడ్డెర్ల సంఘం అధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించిన వడ్డెర సంఘం ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు వడ్డే శ్రీనివాసులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల గోవిందరాజులు మాట్లాడుతూ వడ్డెర సమాజానికి రాజకీయ న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్లో సుమారు 30 లక్షల మంది జనాభా కలిగిన వడ్డెరలకు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఆ పార్టీకి అండగా నిలుస్తూ వచ్చిందని నందమూరి తారక రామారావు పిలుపుతో, వడ్డెర సామాజిక వర్గం పూర్తిగా తెలుగుదేశం పార్టీకి మద్దతుగా ఉందని అలాగే నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర ద్వారా వడ్డెర్ల సమస్యలు వారి ఆర్థిక, పరిస్థితులను అర్థం చేసుకొని పెద్దపీట వేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు, అలాగే వడ్డెర కులానికి రాజకీయంగా సరైన ప్రాధాన్యత ఇవ్వాలని,అందులో ఇప్పుడు వదలబోయే ఎమ్మెల్సీ నామినేటెడ్ పోస్టుల్లో మరియు కార్పొరేషన్ చైర్మన్ పదవులు కేటాయించాలని కోరారు. ఈ సమావేశం లో పల్లవ రాజు,నారాయణప్ప, వడ్డే యల్లప్ప,వడ్డే చంద్ర పాల్గొన్నారు.

పరీక్షలకు ఆన్ లైన్ ద్వారా ఉచిత శిక్షణ

విశాలాంధ్ర-కదిరి: వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మెగా డి. యస్. సి పరీక్షలకు ఆన్ లైన్ ద్వారా ఉచిత శిక్షణను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సాధికారిత అధికారిణి నిర్మలా జ్యోతి తెలిపారు.జిల్లాలోని బీసీ, ఈబీసీ కేటగిరిలకు చెందిన వారు 10తేది నుండి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆన్ లైన్ ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకునే వారు టీచర్ ఎలిజి బిలిటీ టెస్ట్ లో సాధించిన పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, రెండు పాస్ పోర్ట్ ఫొటో లతో పుట్టపర్తిలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కార్యాలయంలో అందచేయ్యాలని కోరారు. మరింత సమాచారం కొరకు 9392141545 సంప్రదించాలని తెలిపారు.

జాతీయ మెగా లోక్ అదాలత్లో పరిష్కారం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ కోర్టు ఆవరణ నందు శనివారం జాతీయ లోక్ అదాలత్ వాసుదేవన్ చైర్మన్ కం సీనియర్ సివిల్ జడ్జి మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి ముజీబ్ పసపల సయ్యద్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి సహచర్యంతో కార్యక్రమం జయప్రదం చేశారు, ఇందులో భాగంగా 93 క్రిమినల్ కేసులు, 24 ఎక్సైజ్ కేసులు, 163 ఎన్ ఐ యాక్ట్ కేసులు , 1 సివిల్ కేసులు, జ్యూడిషియల్ సెకండ్ క్లాస్ కోర్టు 25 పి ఎల్ సి కేస్ ఒకటి మొత్తం 221 కేసులు పరిష్కరించడం అయినది ఈ కార్యక్రమమందు ముఖ్య అతిథులుగా బార్ ప్రెసిడెంట్లు మదన్మోహన్ రెడ్డి మరియు శ్రీనివాసులు పరిష్కారం చేసినారు. ఈ కార్యక్రమం యందు కచ్చిదారులు, న్యాయవాదులు, పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలే కళాశాలలో మహిళా దినోత్సవం

విశాలాంధ్ర-గుడిబండ: మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల గురుకుల కళాశాలలో ప్రిన్సిపల్ ప్రసాద్ అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ మహిళల యొక్క ప్రాముఖ్యత ఔన్నత్యాన్ని , సహనము, ఓర్పుకు మహిళలు సదృశ్యమని కొనియాడారు అనంతరము కళాశాలలో పని చేసే మహిళా అధ్యాపకులకు, మహిళా బోధనేతర సిబ్బందికి పసుపు కుంకుమ, ఆకువక్కలు, పండ్లు,బహుమతులు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లలిత,అధ్యాపకులు అనురాధ,దుర్గా, ప్రమీల, పార్వతి, మంజుల, అర్చన, శైలజ,లలిత,పీడీ రాధ, స్టాఫ్ నర్సు గీత, శ్రీనివాసులు, శివలింగప్పా, రవికుమార్, విద్యార్థినిలు పాల్గొన్నారు.

చలివేంద్రాలు ప్రారంభించిన యువనేత

విశాలాంధ్ర - పామిడి : పామిడి పట్టణంలోని ఎద్దులపల్లి రోడ్డు అంబేద్కర్ సర్కిల్, మరియు పోలీస్ స్టేషన్ ఎదుట శనివారం గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు యువనేత గుమ్మనూరు ఈశ్వర్ చలివేంద్రాలు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ ఎండలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో పాదచారులు ఇబ్బంది పడకుండా చలివేంద్రాలు పట్టణం లో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.వీలైనంతవరకు ముఖ్యమైనపని ఉంటే తప్ప అనవసరంగా ఎవరు బయటకు రావొద్దని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం లో పామిడి పట్టణ, మండల కూటమి నేతలు, కార్యకర్తలు అబిమానులు, శ్రేణులు పాల్గొన్నారు.

వర్ధంతి సందర్భంగా ఆశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర - యాడికి : మండల కేంద్రంలోని, కమలపాడు రోడ్డు, రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో శనివారం మంజుల రాముడు భార్య వెంకట లక్ష్మమ్మ కుమారుడు మంజుల హరిప్రసాద్ 9వ వర్ధంతిని, ఆశ్రమంలో అన్నదానం చేయాలని ఆశతో కుటుంబమంతా కలిసి, అగాపే ఆశ్రమంలో ఉన్న వారందరికీ అన్నదానం చేశారు. పెద్ద కుమార్తె మల్లేశ్వరి, చిన్న కుమార్తె మణికుమారి, అల్లుడు దుర్గాప్రసాద్, తమ్ముడు మంజుల మహేష్, బంధుమిత్రులు పాల్గొన్నారు. ఆశ్రమ ఫౌం డర్ బత్తల ప్రసాద్,ఆశ్రమంలోని వారంతావారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా బసవేశ్వర వాహనోత్సవం

విశాలాంధ్ర - ఉరవకొండ : ఉరవకొండ గవిమఠం శ్రీస్థిత చంద్రమౌళీశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి బసవేశ్వర వాహనోత్సవం ఘనంగా జరిగింది. స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని బసవేశ్వరుడిపై ఉంచి చిన్న రథంలో ఎదురు బసవన్న గుడి వరకు ఊరేగించి పూజల అనంతరం యధాస్థానానికి చేర్చారు. బ్రహ్మోత్సవాల్లో బసవేశ్వరుడి ఉత్సవం కూడా ముఖ్యమైనదే కావడంతో పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ముఖ్యంగా వీరశైవ లింగాయతులు భారీగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గవిమఠం ఉత్తరాదికారి శ్రీకరిబసవ రాజేంద్రస్వామి, ఆదోని చౌకిమఠం పీఠాధిపతి శ్రీకల్యాణి స్వామి,సహాయ కమిషనర్ రాణి, ఏజెంట్ రాజన్న గౌడ్, వీరశైవ సంఘం నాయకులు అర్చకులు ఆలయ సిబ్బంది నారాయణ స్వామి, గోపి, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

ఆంజనేయుడికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-బొమ్మనహాల్ : మండలంలోని నేమకల్లు గ్రామంలో వెలిసిన శ్రీ ఆంజనేయ స్వామి వారికి శనివారం విశేష పూజలు జరిగాయి. ప్రధాన అర్చకులు అనిల్ కుమార్ చార్యులు పూజ కార్యక్రమాలు నిర్వహించారు. వేకువజామున సుప్రభాత సేవ,పంచామృత అభిషేకం నిర్మల్య విసర్జన, విష్ణు పారాయణం, అష్టోత్తర శతనామావళి పూజలు నిర్వహించి వెండి కవచం, పుష్పలంకరణ చేసి నైవేద్యం సమర్పించినా అనంతరం మహామంగళ హారతి ఇచ్చారు. ఈసందర్భంగా వందలాది భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అలయసన్నిదిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆలయావరణంలో స్వామివారి పల్లకి సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది ఓబన్న, తదితరులు పాల్గొన్నారు.